# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 22 మార్చి ,2024,పేజీలు 09


## జిల్లాలో పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు సిబ్బందికి పటిష్ట భద్రత

- కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కే. సురేష్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 21 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో కాగజ్ నగర్ లో నిర్వహించిన జిల్లా ఎన్నికల నోడల్ ఆఫీసర్ మరియు సెక్టార్ ఆఫీసర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఐఏఎస్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఇతర శాఖ సంబంధిత అధికారులు పాల్గొనడం జరిగింది.ఎస్పీ సురేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులు, సిబ్బంది, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీస్ శాఖ మరియు కేంద్ర పార మిలిటరీ సిబ్బందితో పటిష్టమైన భద్రత చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ కే. సురేష్ కుమార్ తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎస్ హెచ్ ఓ పోలింగ్ కేంద్రాల వారిగా సందర్శన చేసి, మౌళిక సదుపాయాలు, అప్రోచ్ రోడ్లు, భద్రత మరియు తదితర అంశాలపై పునర్ పరిశీలన చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, ర్యాంప్, టాయిలెట్, ప్రహరీ ఉండేట్లు చూడాలని, అలాగే ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్ లైన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రాధాన్యత ఇవ్వాలని గత చరిత్ర, ప్రస్తుత పరిస్థితులను అంచనా వేయాలని అన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు జిల్లా పోలీసులు కేంద్ర పార మిలిటరీ సిబ్బందితో పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత నెల రోజుల నుండి జిల్లాలో విస్తృతంగా కార్డెన్ సెర్చ్ ,ఫ్లాగ్ మార్చ్, వాహన తనిఖీలు నిర్వహించామని, ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం తెలిపిన నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, ఏ ఎస్ పి ప్రభాకర్ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## అప్లాస్టిక్ నిషేదిద్దాం

- ప్రపంచ అటవీ దినోత్సవం
- విజయ్ కుమార్ ఎఫ్డీఓ బెల్లంపల్లి




**బెల్లంపల్లి, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్:**

ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా స్థానిక బుగ్గ దేవాలయం ప్రాంగణంలో మరియు పరిసర అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ చెత్తను అటవీ శాఖ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఎఫ్ డి ఓ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యము ప్లాస్టిక్ వల్ల విపరీతంగా పెరిగిపోయింది అని,కావున ప్లాస్టిక్ వాడకం తగ్గించి, ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దమని ప్రతిజ్ఞ చేశారు. ఈ ప్రపంచ అటవీ దినోత్సవ సందర్భంగా ప్లాస్టిక్ నిషేదం గురించి అవగాహన సదస్సులు అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. అలాగే అడవులని, వన్య ప్రాణులను కాపాడటం మన అందరి భాగస్వామ్యంతో సాధ్యమని ప్రతి ఒక్కరూ ఆ దిశగా నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ. సుభాష్ అటవీ క్షేత్రాధికారీ, బెల్లంపల్లి మరియు డివైఆర్ఓలు తిరుపతి, ప్రవీణ్ నాయక్, శ్రీనివాస్, ఎఫ్ బి ఓ లు పాల్గొన్నారు.

## ఈనెల 23న జిల్లాకు ఇన్చార్జి మంత్రి సీతక్క రాక

**నిర్మల్ ప్రతినిధి మార్చి 21, సూర్య మేజర్ న్యూస్**



ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఈ నెల 23 ,24 శని,ఆదివారం ,నిర్మల్ జిల్లాలో పర్యటిస్తారని ,డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు గురువారం తెలిపారు. 23 న శనివారం ఉదయం ఖానాపూర్ పట్టణంలోని జేకే ఫంక్షన్ హాల్లో ఉదయం 11 :00 గంటలకు, నిర్మల్లోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో మధ్యాహ్నం 2:00 రెండు గంటలకు 24 న ఆదివారం ఉదయం భైంసా లో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ పదాధికారులు హాజరు కావాలని కోరారు.

# జిల్లా అంతట చెక్ పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా చేపట్టాలి. కలెక్టర్ రాజర్షి షా

● స్వయంగా ఎసి స్లీపర్ బస్,వాహనాలను తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

**అదిలాబాద్ ,మార్చ్ 21 సూర్య మేజర్ న్యూస్,**



జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్ట్ ల వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ బొరజ్, పిప్పర్ వాడ టోల్ ప్లాజా చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని సూచించారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు.సిసి కెమెరాల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్‌లో వీడియోగ్రఫీకి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా ఏసి స్లీపర్ బస్‌లో ప్రతీ సీటును, వెహికల్స్‌ను స్వయంగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా జిల్లా ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి తనిఖీ చేశారు.బేల మండలం శంకర్ గూడ,జైనత్ మండలం పిప్పర్ వాడ టోల్ ప్లాజా.జైనథ్ మండలం ఆనంద్ పూర్,భీంపూర్ మండలం కరంజి.తలమడుగు మండలం లక్ష్మీపూర్.బోథ్ మండలం ఘన్ పూర్) చెక్ పోస్ట్‌ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట ఎ ఎస్ డి ఎస్పీ జీవన్ రెడ్డి,ఆర్టీవో అధికారులు, తహసిల్దార్లు, తదితరులు ఉన్నారు.





## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్





**ఆదిలాబాదు ఉమ్మడి జిల్లా ప్రతినిధి,మార్చి21,సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలికల పాఠశాల,సేక్రెడ్ హార్ట్ హైస్కూల్ లోని పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షించారు. పదవతరగతి పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలేటర్లు దృష్టి పెట్టాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు. పదవతరగతి పరీక్షలు కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్ష సమయం కన్నా గంట ముందు పరీక్ష కేంద్రాల చుట్టూ పోలీస్ వారు తనిఖీ చేయడం జరుగుతుంది అన్నారు. ప్రశ్నపత్రాలు తీసుకు వెళ్ళడం ఎగ్జామ్ పూర్తయిన తర్వాత మరియు జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రాల వద్ద కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఎవరు కూడా పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ఎవరు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా సహజంగా పరీక్షలకు హాజరై రాయాలన్నారు.అలాగే పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి సెల్ ఫోన్ ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం.రమేష్,గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీల్లో పట్టుబడ్డ 2 లక్షల 45వేల రూపాయలు



**జైనూర్ ,21 మార్చ్ ,సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో గురువారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలోని జంగాన్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా మూడు వాహనాల్లో ముగ్గురినుండి రెండు లక్షల 45వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని జైనూర్ సిఐ అంజయ్య ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. పట్టుకున్న డబ్బులను స్వాధీనం చేసుకున్నామని వారు తెలిపారు. ఈ తనిఖీల లో సిర్పూర్ (యు) ఎస్ఐ మాధవ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వన్య ప్రాణుల రక్షణలో భాగంగా పశువులకు టీకాలు



**కడెం,మార్చి 21, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రపంచ అటవీ దినోత్సవన్ని పురస్కరించుకుని వన్యప్రాణుల సంరక్షణ చర్యలలో భాగంగ గ్రామాల్లో నీ పశువులకు ఉచిత వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డిఆర్ఓ లు సిద్ధార్థ,ప్రకాష్ అన్నారు. గురువారం రోజున నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో మండల అటవీశాఖాధికారి అనిత ఆదేశాల మేరకు కడెం మండల పశువైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని పశువులకు ఉచితంగా వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కవ్వల్ పులుల రక్షిత ప్రాంతంలో వన్యప్రాణులకు గ్రామాల్లో ఉండే పశువుల ద్వారా ఎటువంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగా పశువులకు వ్యాధుల నివారణ టీకాలు వేస్తున్నామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అటవీ బీట్ అధికారులు హలీం, సూర్యనారాయణ రాజు,స్థానిక నాయకులు,రైతులు అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్సై సునీల్



**ఇంద్రవెల్లి,మార్చి21,సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేటట్టు అందరూ సహకరించాలని ఎసై డీ సునీల్ అన్నారు. గురువారం మండలంలోని పలు పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు పరీక్ష కేంద్రంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రం లోపల ఏలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సూచించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.వారి వెంట ఏఎస్ఐ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో కడుపునొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

**బెల్లంపల్లి, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గాంధీనగర్ కు చెందిన వివాహిత మహిళ కడుపు నొప్పి బరించలేక బుధవారం సాయంత్రం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ డి.రమేష్ కథనం ప్రకారం గాంధీనగర్ కు చెందిన గుర్రం సరోజన (48) ఇంట్లో భర్త గుర్రం రామకృష్ణ పనికి వెళ్ళడు ఇంట్లో ఎవరూ లేక పోవడంతో కడుపు నొప్పి బరించలేక ఇంట్లో ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. పనికి వెళ్లిన భర్త ఇంటికి వచ్చి తలుపు తట్టినా ఎంతకు తలుపు రాకపోవడంతో చుట్టూ పక్కల వారిని పిలిపించి తలుపు తెరిచి చూడగా బార్య ఫ్యానుకు ఉరి వేసుకొని మృతి చెంది ఉందన్నారు. సరోజన కు నలుగురు పిల్లలు భర్త ఉన్నారు. భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.రమేష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



**గుడిహత్నూర్,మార్చి21 మేజర్ సూర్య న్యూస్**

మండల కేంద్రంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతి చెందినట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఇంద్రవెల్లి మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన కనక నాందేవ్ ప్రతిరోజు ఒక ఊరికి తిరుగుతూ బిక్షాటన చేస్తూ ఉండేవాడు అందులో భాగంగానే బుధవారం మండల కేంద్రంలో బిక్షాటన చేసి సాయంత్రం తన ఇంటికి తిరిగి వెళ్తుండగా ఓవర్ బ్రిడ్జి పక్కన ఓ కారు ఢీకొట్టగా తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే అతనిని 108లో చికిత్స నిమిత్తం ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవ వేడుకలు

**నేరడిగొండ ,మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**

ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా నేరడిగొండ మండలంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు పెయింటింగ్ పోటీలను నిర్వహించారు పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు డి ఎఫ్ ఓ ప్రశాంత్ బహుమతులను ప్రదానం చేశారు అనంతరం డీఎఫ్ఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ ప్రశాంత్ ఎఫ్ డీ ఓ బర్నోబా ఎఫ్ ఆర్ వో గణేష్ గురుకుల కళాశాల ప్రత్యేక అధికారిని కృష్ణవేణి, విద్యార్థులు పాల్గొన్నారు.



### అంగన్వాడీ కేంద్రంలో
## పోషణ పక్వాడ కార్యక్రమం

**కడెం,మార్చి 21, సూర్య మేజర్ న్యూస్ :**

గర్భిణీలు,బాలింతలు తప్పనిసరిగ పౌష్టికాహారం తీసుకోవాలని కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ అంగన్వాడి టీచర్ లక్ష్మీ సూచించారు.గురువారం ఐసిడిఎస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నచ్చన్ ఎల్లాపూర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ లక్ష్మీ అధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు.గర్భిణీలు,బాలింతలు చిన్నారులకు అందించే పౌష్టికాహారం పట్ల వివరించి అవగాహన కల్పించారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులను తప్పనిసరిగ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు.. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ కార్యదర్శి రమాదేవి,వైద్య సిబ్బంది రేణుక,ఆశా వర్కర్ గోదావరి,సిబ్బంది బుచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.



# శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ..జిల్లా ఎస్పీ కే సురేశ్ కుమార్

## - ఎన్నికలు సజావుగా జరగడానికి
## జిల్లాకు కేంద్ర పారా మిలిటరీ దళాల రాక

**ఆసిఫాబాద్ ప్రతినిధి 21 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకి తావులేకుండా సజావుగా నిర్వహించేందుకు జిల్లాకి కేంద్ర సాయుధ బలగాలు కేటాయించటం జరిగింది. దీంతో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు తో పాటు ఎన్నికల నియమావళి ప్రకారం వాహనాల తనిఖీలు,ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా పటిష్ట మైన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా ఎస్.పి కే సురేశ్ కుమార్ ఐపిఎస్ తెలిపారు. ఎన్నికల నియమావళి పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్ర సాయుధ బలగాలు పూర్తి సహకారం అందించాలని తమకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలపడం జరిగింది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించాలని సూచించారు.ఎన్నికలలో ప్రజలను ప్రభావితం చేయడానికి డబ్బు,మద్యం ఇతర సామాగ్రి జిల్లాలోనికి ప్రవేశించకుండా చెక్ పోస్టుల ద్వారా వివిధ శాఖల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రజలలో మనోధైర్యాన్ని నింపేలా ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించాలని తెలియజేశారు. ఎస్.హెచ్.ఒ.లు తమ ఏరియాపై పూర్తి అవగాహన కలిగి ఉండి అల్లర్లు సృష్టించేవారిని,పాత నేరస్తులను ముందుగా గుర్తించి బౌండోవర్ చేయాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాల్సిన భాధ్యత మన అందరిపై వుందని అన్నారు. ఎవరైనా విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన శాఖాపరమైన చర్యలుంటాయన్నారు.చెక్ పోస్టలలో సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొవాలని, రాత్రి



సమయాలలో తనిఖీ నిర్వహించేటప్పుడు రేడియం జాకెట్స్ ధరించాలని అన్నారు. వాహన తనిఖీ నిర్వహించే సమయంలో ఇతరులతో మర్యాద పూర్వకంగా మాట్లాడాలని సూచించారు. సమస్యను తగ్గించాలే కానీ మనమే సమస్యగా కాకూడదని తెలిపారు. అదేవిధంగా ఎస్ పి రెబ్బెన పోలీస్ స్టేషన్ పరిదిలోని గోలేటి టౌన్ షిప్ లో కేంద్ర సాయుధ పోలీసు బలగాల కోసం ఏర్పాటు చేసిన వసతి సదుపాయాలను పరిశీలించడం జరిగింది. రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎస్ హెచ్ ఓ పోలింగ్ కేంద్రాల వారిగా సందర్శన చేసి, మౌళిక సదుపాయాలు, అప్రోచ్ రోడ్లు, భద్రత ,తదితర అంశాలపై పునర్ పరిశీలన చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, ర్యాంప్, టాయిలెట్, ప్రహారీ ఉండేట్లు చూడాలని, అలాగే ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడ్ లైన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ప్రాధాన్యత ఇవ్వాలని గత చరిత్ర, ప్రస్తుత పరిస్థితులను అంచనా వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డి.ఎస్.పి.సదయ్య,ఎస్బి సి.ఐ రాణప్రతాప్, రెబ్బెన సి.ఐ చిట్టి బాబు,ఎస్.ఐ చంద్ర శేఖర్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవ
## కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ ఎమ్మెల్యే



**భైంసా,మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని వెండి బంగారం వర్తక సంఘం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి 18 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీదేవి-భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవము, అన్నదాన(భండార) కార్యక్రమంలో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. అనంతరం వేద పండితులచే దివ్యశీస్సులు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భైంసా కౌన్సిలర్లు,బిజెపి నేతలు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరులు,పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహాన్ని దొంగలించిన దుండుగల పై చర్యలు తీసుకోవాలి-సుంకెట పోశెట్టి

**భైంసా,మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**



మల్కాజిగిరి జిల్లాలోని జ్యోతి నగర్ ధోబి ఘాట్ దగ్గర ఏర్పాటైన చిట్యాల ఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు దొంగిలించడం యావత్ తెలంగాణలోని బహుజనులందరిని అవమానించడమేనని తెలంగాణ రజక సంఘాల కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ సుంకెట పోశెట్టి భైంసాలోని పాత్రికేయుల సమావేశంలో అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ అధికారులు వెంటనే దుండగులను గుర్తించి,అరెస్ట్ చేసి వారిని శిక్షించాలని, లేని ఎడల రాష్ట్రా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ఆరోగ్యం
## -ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్



**తానూర్,మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం మొగిలి గ్రామంలో కొనసాగుతున్న అఖండ హరినామ సప్తహా కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని గ్రామస్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల బీజేపీ నేతలు,నాయకులు కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## వేసవి కాలం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**శ్రీరాంపూర్ మార్చి 21, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియాలోని ఉపరితల గనులు,విభాగాలలో పనిచేస్తున్న సింగరేణి కార్మికుల కు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం సమస్యలను పరిష్కరించాలని ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు ఆదేశాల మేరకు సి హెచ్ పీ ఇంజనీర్ మోహన్ కు, శ్రీరాంపూర్ ఏరియా సెక్రటరీ అన్ రెడ్డి సమ్మిరెడ్డి, ఫిట్ సెక్రటరీ లతీఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అన్ రెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ సింగరేణి ఉపరితల గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, చల్లని తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, రోడ్లపై ట్యాంకర్లతో నీటిని స్ప్రే చేస్తూ తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని పేర్కొన్నారు. సి హెచ్ పి లో మూడు షిఫ్టులలో మ్యాన్ పవర్ చాలా తక్కువగా ఉండడంతో ఉన్న కార్మికులకు అదనపు బాధ్యతలు ఇస్తూ కార్మికులపై పని భారాన్ని పెంచుతున్నారని వెంటనే ఐఈడితో ప్రక్షాళన చేయించి మ్యాన్ పవర్ ను పెంచాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, లక్ష్మణ్, నరసయ్య, రమేష్, ఫరూక్, తిరుపతిరెడ్డి, సదానందం,రమేష్,తిరుపతి తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ఉపాధి హామీ పనులను
## పరిశీలించిన ఎంపీడీవో రాజ్ వీర్



**నేరడిగొండ మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వాగ్ధరి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను,గ్రామంలో ఉన్న నర్సరీలకు వెళ్లి మొక్కలను ఎంపీడీవో రాజ్ వీర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డీ ఓ రాజ్ వీర్ టెక్నికల్ అసిస్టెంట్ పిల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా సెక్రటరీ గా పనాస కళావతి నియామకం

**శ్రీరాంపూర్, మార్చ్ 21, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా సెక్రటరీగా (డీసీసీ సెక్రటరీ) నస్పూర్‌లోని సంఘం మల్లయ్య పల్లెకు చెందిన పనాస కళావతి నియామకం అయ్యారు. ఈ మేరకు మంచిర్యాల శాసనసభ్యుడు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, ప్రేమ్ సాగర్ రావు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు.తనపై నవమ్మకముతో పదవి బాధ్యతలు అప్పగించి నందుకు పార్టీ పటిష్ట తకు, అభివృదికి కృషి చేస్తాను అని తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన
## ముధోల్ మాజి ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి

**భైంసా,మార్చ్ 21,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ముధోల్ మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,నిర్మల్ జిల్లా పార్టీ ఇంచార్జ్ మల్లేశం,ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థులు డాక్టర్ ఆత్రం సుగుణ,ఆత్రం భాస్కర్ తదితరులు ఉన్నారు.



## ఉపాధి కూలీలకు పూర్తి స్థాయిలో పని కల్పించేందుకు చర్యలు

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**




**ఆసిఫాబాద్ ప్రతినిధి 21 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు పూర్తి స్థాయిలో పని కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, పంచాయితీరాజ్ ఈ.ఈ. ప్రభాకర్ లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఏ. పి. ఎం. లు, సి. డి. పి. ఓ. లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో ఉపాధి కూలీలకు పూర్తి స్థాయిలో పనులు కల్పించాలని తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులకు సంబంధించి ఉపాధి హామీ కూలీల హాజరు శాతాన్ని పెంచాలని, దినసరి వేతనం పెంపొందించేందుకు నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులను నిర్దేశించిన సమయానికి పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. సక్షం అంగన్వాడీ కేంద్రాలలో పోషణ వాటిక నిర్వహణ, వర్షపు నీటి సంరక్షణ యూనిట్లను ఏర్పాటు చేసి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

**సారంగాపూర్ మార్చి 21 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలోని చించోలి బి గ్రామ సమీపంలో గల శ్రీ గండి రామన్న హరిత వనంలో ప్రపంచ అటవీ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర సర్కిల్ సీసీఎఫ్ శరవణన్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రామ్ కిషన్ యాదవ్, ఎఫ్డీఓ రవీందర్, ఎఫ్ఆర్ఓ రమేష్ రావు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ లేఖతో ఎంపీపీ.విమలబాయి, తదితరులు

**వాంకిడి, మార్చి 21,సూర్య మేజర్ న్యూస్,**

వాంకిడి మండల ఎంపీపీ ముండె విమలాబాయి గురువారం



బిఆర్ఎస్ పార్టీకి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామ చేశారు. ఈ మేరకు మండలంలోని పలువురు మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, బిఆర్ఎస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిణామాల దృష్ట్యా పార్టీని వీడనున్నట్లు పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ద్వారా మండల ప్రజలకు సేవా చేసేందుకు అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి, పార్టీ జిల్లా నాయకులకు, మండల కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాజీనామ లేఖను బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో సవాతి ఎంపిటిసి కొడప మారూతి. మాజీ సర్పంచ్ లు ఆదె మారూతి. నగోషె భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు అన్నారావు, దీపక్ ముండె, తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.25 లక్షల నగదు పట్టివేత



**వాంకిడి, మార్చి 21,సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని మహారాష్ట్ర సరిహద్దులో ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్పోస్ట్ వద్ద గురువారం నిర్వహించిన వాహానాల తనిఖీలో వేర్వేరు వ్యక్తుల నుంచి రూ. 2.25 లక్షల నగదు పట్టుబడినట్లు ఎస్సై సాగర్ తెలిపారు. మహారాష్ట్ర వైపు నుంచి ఆసిఫాబాద్ వైపుకు వస్తున్న శ్రీనివాస్ రావు వద్ద నుంచి రూ. లక్ష, సంజీవ్ అనే వ్యక్తి వద్ద నుంచి రూ. 1.25 లక్షల నగదు పట్టుబడినట్లు తెలిపారు. ఎలాంటి పత్రాలు లేని కారణంగా పట్టుబడిన నగదును సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. తనిఖీల్లో ఏఎస్సై పోషెట్టి, కెరమెరి ఎంపివో అంజద్ షాషా. తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం.

**- డీసీసీ అధ్యక్షులు శ్రీహరీ రావు.**

సారంగాపూర్ మార్చి 21 సూర్య మేజర్ న్యూస్

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని డి సీసీ అద్యక్షులు శ్రీహరీ రావు అన్నారు.గురువారం సారంగాపూర్ మండల భోరిగావ్ రెడ్డి సంఘం వానికి రూ.5 లక్షల నిధులు మంజూరు నిచ్చిన డిసీసీ అద్యక్షులు శ్రీ హరి రావు సన్మానించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నర్సయ్య మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి రూ.ఒక కోటి.28 లక్షలు మంజూరు చేయించిన డీసీసీ అద్యక్షులు శ్రీహరిరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.మండలంలో వివిధ కుల సంఘాల భవన నిర్మాణానికి, పహారి గోడ నిర్మాణ,మజీద్, చర్చిల్లో పెండిన్ వర్క్స్,సీసీ డ్రైనేజీ లు,సీసీ రోడ్డు నిర్మాణాలకు నిధుల మంజూరు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యం రెడ్డి,పృథ్వీరాజ్ రెడ్డి, సంఘ సభ్యులు రామచందర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,నరేష్ రెడ్డి,లక్ష్మన్,తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఆర్ పి 1 గని లో ప్రమాదం, తెగిన కార్మికుడి రెండు పదాలు

**శ్రీరాంపూర్, మార్చ్ 21, సూర్య మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ సింగరేణి ఏరియాలోని ఎస్ఆర్పి వన్ బొగ్గు గనిలో గురువారం ఉదయం ప్రమాదం జరిగింది. కార్మికుడు పాదం సత్యనారాయణ ఉదయం మొదటి షిఫ్ట్ విధిలో భాగంగా గనిలోని ఆరో సీము ఆరో రేసు ప్రాంతంలో టబ్బులు లాగే తాడు తిరిగేందుకు ఏర్పాటుచేసిన పుల్లి (చక్రం ) కి రిపేర్లు చేపట్టారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కార్మికుడు పుల్లి పై జారి పడటంతో ఆయన రెండు పదాలు తెగిపోయాయి. కార్మికుడిని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన ట్రీట్మెంట్ కోసం కరీంనగర్ కు తరలించారు.

### యజమాన్యం నిర్లక్ష్యం వల్లే గని ప్రమాదం

వరుసగా సింగరేణి గనులలో ప్రమాదాలు చోటు చేసుకోవడంతో కార్మికులు భయాందోళనకు గురవుతున్నారు మేనేజ్మెంటు సేఫ్టీ పైన శ్రద్ధ చూపకపోవడం మార్చి నెల ముగిస్తున్న సందర్భంగా మేనేజ్మెంట్ పూర్తిగా ప్రొడక్షన్ టార్గెట్ మీద శ్రద్ధ చూపడంతో ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని దీనికి పూర్తిగా యజమాన్యం నిర్లక్ష్యమే కారణం కారణమని ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల పట్ల ఐ ఎన్ టి యు సి యూనియన్ ఆందోళన తెలపడం జరుగుతుంది అని అన్నారు. ఎస్ఆర్పి 1 మైన్ లో జరిగిన ప్రమాదంలో సత్యనారాయణ అనే హ్యామర్ మెన్ కార్మికుడికి జరిగిన ప్రమాదంలో అతని 2 కాళ్లకు తీవ్ర గాయాలు కావడం జరిగింది.ఈ విషయం తెలిసిన బ్రాంచ్,కేంద్ర నాయకత్వం రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ కి వెళ్లే లోపే అతడిని కరీంనగర్ లోని మేడికవర్ హాస్పిటల్ కు తరలించడం జరిగింది అని, ఈ విషయం వెంటనే యూనియన్ సెక్రటరీ జనరల్ బి .జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు వెంటనే స్పందించి డైరెక్టర్ కి ఫోన్ చేసి మాట్లాడటం జరిగింది. అని అన్నారు. అతనికి మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలాగా చూడాలని, జరిగినటువంటి ప్రమాదాలకు పూర్తిగా మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని బాధ్యులైన అధికారులపైన చర్యలు తీసుకోవాలని, అన్నారు.

### రక్షణ కమిటీ వైఫల్యంతోనే గని ప్రమాదం

రక్షణ కమిటీ వైఫల్యంతోనే గని ప్రమాదం జరిగిందని సిఐటియు శ్రీరాంపూర్ డివిజన్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ కాలికి బొంతలు చుట్టి చికిత్స నిమిత్తం రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ కు తరలించారని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు అని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రథమ చికిత్స చేయడానికి ప్రథమ చికిత్స సామాగ్రి కూడా లేకపోవడం దౌర్భాగ్యం అని దీనికి రక్షణ కమిటీ వైఫల్యమే గని ప్రమాదానికి కారణమని అన్నారు.

## ఓటు హక్కు వజ్రాయుధంలాంటిది ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్



**నిర్మల్ ప్రతినిధి,మార్చి 21, సూర్య మేజర్ న్యూస్**

ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్న కళాశాల విద్యార్థినులకు పోలింగ్ పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటు హక్కు అనేది దేశ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమని ప్రతి ఓటరు మే 13 పోలింగ్ రోజున విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. యువత తాము ఓటు వేయడమే కాకుండా కుటుంబ సభ్యులు ఓటు వేసేలా ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజెయాలంటూ ఎన్నికల ప్రక్రియను వివరించారు. ఓటు హక్కును వినియోగించుకుంటే బలమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినవారు అవుతారని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నచ్చకపోతే ఎన్నికల సంఘం నోటా అనే అవకాశాన్ని కల్పించిందని అన్నారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల్లో నూతనంగా 7078 మంది ఓటర్లు తొలిసారి తమ ఓటు హక్కు ను వినియోగించుకోనున్నారని తెలిపారు. ఓటింగ్ శాతం పెరగడానికి యువత కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నమూనా ఓటింగ్ మిషిన్ పనితీరును విద్యార్థులు పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీ.ఆర్.డీ.వో విజయలక్ష్మి, ఆయా కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రేణుక మాత (ఎల్లమ్మ తల్లి ) అష్టమ వార్షికోత్సవ కరపత్రం విడుదల

**ఖానాపూర్ రూరల్. ఆగస్టు 21 సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలోని పరమ పావని ఉత్తరవాహిని గోదావరి తీరంలో వెలసిన శ్రీ రేణుక మాత(ఎల్లమ్మ తల్లి)ఆలయ అష్టమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఖానాపూర్ గౌడసంఘం ఉత్సవకరపత్రంను స్థానిక ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో విడుదల చేసారు. ఈనెల 26 నుండి ప్రారంభం అయ్యి వచ్చేనెల 2 న ఉత్సవాలునిర్వహించనున్నారు. 26 నుండి 30వ తేదీ వరకు జోగుఎత్తుట,31వ తేదీ రోజు పోచమ్మ తల్లికిబోనాలు,1వ తేదీన గంగాస్నానమ్,2వ తేదీన ఎల్లమ్మ తల్లికి బోనాలు,రేణుకమాత-జమదగ్ని వార్ల కల్యాణం, మహా అన్నదానం, ప్రతిరోజు ఎల్లమ్మ ఆలయంవద్ద రాత్రికి ఒగ్గు కళాకారులచే ఒగ్గుకథ ,సాంస్కృతిక కార్యక్రమాలు జరుగును.



## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి

### - డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్ మార్చి 21, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని కేఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారమే ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేస్తున్నామన్నారు. నిర్మల్



నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన కార్యకర్తలు ఉన్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసే బాధ్యత పార్టీ కార్యకర్తలపై ఉందన్నారు. పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఎవ్వరికి అవకాశం వచ్చినా కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

## స్వర్ణలో విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం

**సారంగాపూర్ మార్చ్ 21 సూర్య మేజర్ న్యూస్**



విద్యుత్ ఘాతం తో ఇల్లు దగ్ధమై ఇంట్లోని విలువైన సామాగ్రి అగ్నికి ఆహుతైన ఘటన మండలంలోని పోన్కూర్(స్వర్ణ) గ్రామంలో లో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అచ్చు రాజేశ్వర్ కుటుంబ సభ్యులతో కలసి ఉదయం వ్యవసాయ పనులకు వెళ్ళారు మద్యాన్నం 12-45 నిమిషంలో ఇంటి నుండి పొగలు కమ్మి అగ్నిమంటలు బయటకు వచ్చాయి. గ్రామస్థులు వెంటనే ప్రక్కనే ఉన్న భోరు పంపుతో నీరు పట్టి మంటలు ఆర్పరు. ఇంటి యజమానికి పోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వచ్చి చూసేసరికి ఇంటిలోని విద్యుత్ మీటర్ సర్క్యూట్ తో మంటలు రేగి ఇంటిలోని గృహోపకార వస్తువులు,బియ్యం,బట్టలు, వ్యవసాయ పని ముట్లు,వంట సామాగ్రి కాలి బూడిద అయ్యిందని బాధితులు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రెవెన్యూ అధికారి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పంచనామా నిర్వహించారు. ఈ ఘటనలో రూ.1 లక్ష 20 వేలు ఆస్తినష్టం జరిగిందని రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట నర్సయ్య తెలిపారు.

## గర్భిణీలు సాధారణ ప్రసవాల వైపు మొగ్గు చూపాలి

### - న్యూ వెల్మల్ పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమత



**సోన్,మార్చి 21 సూర్య మేజర్ న్యూస్:**

గర్భిణులు సాధారణ ప్రసవాల వైపు మొగ్గు చూపాలని డాక్టర్ సమత అన్నారు. మండలంలోని న్యూ వెల్మల్ గ్రామంలో గల పిహెచ్సి ఆఫీసర్ డాక్టర్ సమత మాట్లాడుతూ గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రసవం అయ్యేందుకు ప్రయత్నం చేయాలని అన్నారు. బుధవారం రాత్రి న్యూ వెల్మల్ పిహెచ్సిలో లక్ష్మణ్ చందా మండలం బోరిగాం గ్రామానికి చెందిన పావని అనే గర్భిణికి సాధారణ ప్రసవం చేసినట్లు డాక్టర్ సమత తెలిపారు. పావని మొదటి కాన్పులో ఆడబిడ్డకు జన్మనిచ్చిందని, పాప 2.9 కిలోల బరువు ఉందని, తల్లి బిడ్డలు క్షేమంగానే ఉన్నారని, అనంతరం బాలింతరాలు పావనికి ఎం సి హెచ్ కిట్టు అందించామని డాక్టర్ సమత తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ నిర్మల,ఏఎన్ఎం రాధా,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా

### - డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు



**సోన్,మార్చి 21 సూర్య మేజర్ న్యూస్:**

నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. గురువారం సోన్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన మాల సంఘం భవన నిర్మాణానికి 3లక్షలు, మాదిగ సంఘం భవనానికి 5 లక్షల రూపాయలు ,మంజూరు చేశారు. ఈ సందర్భంగా వివిధ సంఘ సభ్యులు జిల్లా కేంద్రంలోని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు క్యాంపు కార్యలయం లో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. సంఘ భవనానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు ,సోన్ మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి ,మాదాపూర్ తాజా మాజీ సర్పంచ్ రాజనరసింహ రెడ్డి, కుస్తాపురం గంగారెడ్డి, అల్లూరి రాజు రెడ్డి, విశ్వనాథ్,శ్రీహరి రావును శాలువ తో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దలు ఉన్నారు.

## డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**నిర్మల్ ప్రతినిధి మార్చి 21, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ నియోజకవర్గంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. మామడ మండల ప్రజా పరిషత్ వైస్ ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి, ఆరేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ అరవింద్ రావు గురువారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో నిర్మల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదని తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని,రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సామ వికాస్ రెడ్డి,కె.శ్రీనివాస్ గౌడ్,గంగాధర్ సాయి కృష్ణ సాయినాథ్,భూమన్న తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను గుర్తించి, కనీస వేతనం 26,000 చెల్లించాలి

- క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్మికుల నూతన కమిటీ ఎన్నిక
- సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు: దూలం శ్రీనివాస్



**రామకృష్ణాపూర్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్**

మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమను పాలకులు గుర్తించి వారికి కనీస వేతనం 26,000 రూ"లు చెల్లించాలని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమావేశం మహేందర్ అధ్యక్షతన నిర్వహించి నూతన కమిటీ అధ్యక్షుడు ఎం మహేందర్, కార్యదర్శి వెమూర్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షుడు జి. రాజశేఖర్, సహాయ కార్యదర్శి ఎం.నారాయణ,కోశాధికారి జె. దేవావరం, ప్రచార కార్యదర్శి కాసర్ల తిరుపతి, కమిటీ సభ్యులు కూనరపు సరోజన, బి. రవి, ఐ రాజాం, సిహెచ్. పోషం, కాసర్ల కుమార్, సిహెచ్ రాజు, ఈ వెంకట్,తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ...గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదు. కోవిడ్ సమయంలో కూడా కార్మికులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేసి ప్రభుత్వం, ప్రజల మన్ననలు పొందారు. కానీ కార్మికుల పొట్టలు నింపే ప్రయత్నం మాత్రం చేయ్యలేదు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన కార్మికుల శ్రమను గుర్తించి, వారి పనిని గౌరవించి 26,000 రూ"లు కనీస వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి పేర్కొన్నారు.

## నిర్మల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా కవితా రెడ్డి



**నిర్మల్ మార్చి 21, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా వై .కవితా రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నిర్మల్ బార్ అసోసియేషన్ లో పలు పోస్టుల కోసం బుధవారం వరకు నామినేషన్లను స్వీకరించారు. రేపటితో నామినేషన్ల ప్రక్రియ ఉపసంహరణ ఉండగా 28న ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కవితా రెడ్డిని పలువురు న్యాయవాదులు శాలువాతో ఘనంగా సన్మానించారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ఉపాధి హామీ పరిశీలించిన నోడల్ అధికారి సురేష్

**వేమనపల్లి,మార్చి21,సూర్య మేజర్ న్యూస్ :** వేమన పల్లి మండలంలోని గొర్లపల్లి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఏపిఓ.సత్య ప్రసాద్ ,నోడల్ అధికారిగా సురేష్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా మస్టర్ తనఖీ చేసి కూలీలకు తగు సూచనలు చేయటం జరిగింది.దస్నా పూర్ గ్రామ పంచాయతీలో ఉపాధి నిధులతో జరుగుతున్న గ్రామ పంచాయతీ నర్సరీనీ పరిశీలించి మొక్కల సంరక్షణ చర్యలు తీసుకోవాలని క్షేత్ర సహాయకునీకి తెలియ చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలోఇసి మధుకర్ క్షేత్ర సహాయకులు రాజలింగ్ వెంక గౌడ్ తది తరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

- కార్యకర్తల సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు: బాల్క సుమన్



**రామకృష్ణాపూర్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నూరు నియోజకవర్గం, రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, చెన్నూరు మాజీ శాసనసభ్యులు, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు బాల్క సుమన్, ఎన్నికల ప్రచారంలో భాగంగా అనుసరించాల్సిన విధానాలను నాయకులకు వివరించారు. పార్లమెంటరీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, డాక్టర్ రాజా రమేష్, వివిధ వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ప్రతిష్టాపన



**నిర్మల్ మార్చి 21, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని సాయి గండి రామన్న క్షేత్రం వెనక గురువారం శ్రీ వల్లి దేవసేన సహితముగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయం ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు నిత్య విధి, రుద్రహోమం, చండీహోమము, ప్రతిష్టంగా హోమాలు, హారతి, మంత్రపుష్పము, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఆలయాన్ని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

**నిర్మల్ ప్రతినిధి మార్చి 21, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలం చించోలి బి గ్రామ సమీపంలోని శ్రీ గండి రామన్న హరిత వనంలో ప్రపంచ అటవీ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు.బాసర సర్కిల్ సీసీఎఫ్ శరవణన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి రామ్ కిషన్ల్ పాల్గొన్నారు



## ఎవరైనా సమస్యలు సృష్టిస్తే ఊరుకునేది లేదు

- శాంతిభద్రతల విషయంలో రాజీ పడేదిలేదు,ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలి.ఏసీపీ ప్రకాష్



**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రజలందరి బాధ్యతని, ప్రజాస్వామ్యంలో ఓటుహక్కును ప్రజలంతా వినియోగించుకోవాలని, ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని డీసీపీ ప్రకాష్




పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలకు భరోసా కల్పించేందుకు పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురునానక్ గార్డెన్ నుండి అంబేద్కర్ చౌరస్తా, గాంధీ చౌక్, పాత బస్టాండ్ మీదుగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఎవరైనా సమస్యలు సృష్టిస్తే ఊరకునేది లేదన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీ పాడబొమన్నారు. అంతకు ముందు గురునానక్ గార్డెన్ లో అయన ఎన్నికల్లో తీసువాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీఏపీఎఫ్ కమండర్ పాండే, లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్, ఎస్సై చంద్రకుమార్, సీఏపీఎఫ్ సిబ్బంది, పోలీసులు, బ్లూ కోట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మిత్రుని పెళ్లిరోజు ను పురస్కరించుకొని స్వచ్ఛందంగా రక్తదానం చేసిన స్నేహితులు

**రామకృష్ణాపూర్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా గద్దె రాగడి ప్రాంతానికి చెందిన ఆకనపల్లి సురేష్ స్వామి తన వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని తన పదిమంది మిత్ర బృందంతో కలిసి జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ కాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్త నిధి కేంద్రంలో గురువారం స్వచ్ఛంద రక్తదానాన్ని చేసినారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబర్ వి.మధుసూదన్ రెడ్డి, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి కే.సత్యాపాల్ రెడ్డి పాల్గొని రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా వి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ జన్మ దినోత్సవాలను వివాహ మహోత్సవాల కార్యక్రమాల సందర్భమున స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావలసిందిగా విజ్ఞప్తి చేశారు, ఈ శిబిరంలో ఆకన్పల్లి సురేష్, వేణుగోపాల్, శ్రీధర్, శరత్ , రమేష్ మరియు రక్త నిధి సిబ్బంది కే మాధవి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
శుక్రవారం 22 మార్చి 2024

## సిర్పల్లి అంతరాష్ట్ర చెక్ పోస్ట్ పరిశీలించిన: ఎస్పీ జానకి షర్మిల



**సారంగాపూర్ మార్చి 21 సూర్యా మేజర్ న్యూస్**

సారంగాపూర్ మే 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళిలో బాగంగా ఏర్పాటు చేసిన మండలంలోని సిర్పల్లి అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ను గురువారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆకస్మికంగా సందర్శించి చెక్ పోస్ట్ లలో సిబ్బంది తనిఖీల విధులను పరిశీలించారు. ఈ సంధర్బంగా ఎస్పీ మాట్లాడుతూ..... ఎన్నికల నియమావళి పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్ర సాయుధ బలగాలు పూర్తి సహకారం అందించాలని తమకు కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. మహారాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వాహనాల తనిఖీల సమయంలో వీడియోగ్రఫీ తీసుకోవాలని అన్నారు. తనిఖీలలో 50 వేలకు మించి పట్టుబడిన నగదునుపంచనామా నిర్వహించి జిల్లా గ్రీవెన్స్ కమిటికి అప్పగించాలని అధికారులకు సూచించారు. ఎస్. హెచ్. ఒ. లు తమ ఏరియాపై పూర్తి అవగాహన కలి ఉండి అల్లర్లు సృష్టించేవారిని, పాత నేరస్తులను ముందు గుర్తించి బౌండోవర్ చేయాలన్నారు. ఎన్నికలు ప్రశాంతం జరిగేలా చూడాల్సిన భాద్యత మన అందరిపై వుందని అన్నారు. ఎవరైనా విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎస్. బి ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, నిర్మల్ గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, స్థానిక ఎఎస్సై వస ,కానిస్టేబుల్ రవి, రెవెన్యూ రికార్డ్ అసిస్టెంట్ నర్సయ్య, సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ అటవీ దినోత్సవం

**సారంగాపూర్ మార్చి 21 సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ మండలంలోని చించోలి బి గ్రామ సమీపంలో గల శ్రీ గండి రామన్న హరిత వనంలో ప్రపంచ అటవీ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర సర్కిల్ సీసీఎఫ్ శరవణన్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రామ్ కిషన్ యాదవ్, ఎఫ్డీఓ రవీందర్, ఎఫ్ఆర్ఓ రమేష్ రావు, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీఎన్ టెంట్ హౌస్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాతరి స్వామి

**బెల్లంపల్లి టౌన్, మార్చి 21 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి బస్తీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గరలో కేజీఎన్ టెంట్ హౌస్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి టెంట్ హౌస్ మంచి సక్సెస్ కావాలని యాజమాని మహమ్మద్ రాహీల్, శాకీల్ కు స్వీట్ తినిపిస్తూ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అఫ్జల్ బాయ్ , టౌన్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య వైస్ ప్రెసిడెంట్ లెంకల శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్తిబాబు, బ్రహ్మం, కృష్ణ, కిషన్, ఐలు, తదితర కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.




# ప్రజల కోసం జీవించే నిజమైన లీడర్‌ను బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

**మందమర్రి టౌన్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్.**

డబ్బుకోసం పనిచేసే పొలిటిషన్ ను కాదని, ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం జీవించే నిజమైన లీడర్ నని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మందమర్రి మండలంలోని



నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా, విద్యార్థి యువజన, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులతో గురువారం మందమర్రి పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో చెన్నూరు మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పాల్గొని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై, ప్రచారంలో అనుసరించాల్సిన విధివిధానాలపై ఇరువురు కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ రానున్న పెద్దపల్లి పార్లమెంటరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఒక్క ఓటమితో ఎవరూ బాధపడవద్దని మొండి ధైర్యంతో ప్రజా సమస్యలపై పోరాడాలని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, పార్లమెంట్ ఎలక్షన్స్ వేదికగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎక్కడికక్కడ నిలదీయాలని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం కళ్ళ ముందు ఉందని, 9 1/2 ఏళ్ల బీఆర్ఎస్ పాలనను మూడు నెలల కాంగ్రెస్ పాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతలకు రైతుబంధు నిలిపివేశారని, ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆపివేశారని, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించడం లేదని, పెన్షన్ల పెంపు జరగలేదని, మహాలక్ష్మి పథకం అమలు ఊసేలేదని ఆరోపిస్తూ కాంగ్రెస్ లోపాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది మరొకటని, మోసపూరిత పథకాలు అమలు చేయలేక కాలయాపనతో ఎన్నికల్లో పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నిస్తున్నదని వ్యక్యానించారు. రాష్ట్ర అభివృద్ధిని, ప్రజా సమస్యలను పక్కకు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బు సంచులు మోసే పనిలో ఉన్నారని, ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నటువంటి పరి భాష, ఆయన ప్రవర్తనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, భాష, మాటతీరు రెండు మార్చుకోవాలని హితవు పలికారు. కాంగ్రెస్ అరాచకాలను, హామీలపై నిలదీస్తున్న జర్నలిస్టులపై, ప్రజలపై, బీఆర్ఎస్ కార్యకర్తలపై విచక్షణ రహితంగా దాడులు, వేలాదిగా కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. చెన్నూరు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థిగా వివేక్ ప్రకటించిన మేనిఫెస్టోని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష హెూదాను సమర్థవంతంగా నిర్వహించి హుందాగా నిలుస్తామని అన్నారు. 420 హామీలతోపాటు, ఆరు గ్యారెంటీలలో ఒక్క గ్యారెంటీ కూడా పూర్తి అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజల పక్షాన పోరాటం చేయాలంటే, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకే ఓటేసి భారీ మెజార్టీతో ఈశ్వర్ ను భారీ మెజారిటీ గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ డబ్బుకోసం పనిచేసే పొలిటిషన్ ను కాదని, ప్రజల సమస్యలు పరిష్కరించడం కోరకు బ్రతికే నిజమైన లీడర్ నని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ అబద్ధాల ప్రచారాలను నమ్మి మోసపోయి గోస పడుతున్నారని, గెలుపు ఓటములు సహజమని కార్యకర్తలు నిరాశ పడవలసిన అవసరం లేదని కార్యకర్తలకు బరోసా కల్పించారు. తెలంగాణ రాక ముందు కరెంట్ లేదనీ, నీళ్లు లేవు, ఆకలి చావులు, వలసలు ఉండేవని, కేసీఆర్ పాలనలో రాష్ట్ర రూపు రేఖలు మార్చి దేశంలోనే తెలంగాణను నెంబర్ 1 గా నిలిపారని అన్నారు. 60 సంవత్సరాలు పాలించిన పాలకులు ఉచిత, కరెంట్, సాగు నీరు, ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అది కేసిఆర్ కు ఎందుకు సాధ్యం అయ్యిందో ప్రజలు అర్ధం చేసుకోవాలని, ఐటీ రంగంలో పరిశ్రమలకు 4 వందల కోట్లు పెట్టుబడులు కెటిఆర్ తెచ్చారని, అలాగే 18 లక్షల మందికి ఐటి రంగంలో ఉద్యోగాలు కేటీఆర్ హయాంలో ఇవ్వడం జరిగిందని, సింగరేణిలో 18 వేల మంది డిపెండెంట్ ఉద్యోగాలు, 12660 గ్రామపంచాయతీలు, రెసిడెన్షియల్ స్కూల్ పెంచి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పథకాల అమలు చేతకాక గత ప్రభుత్వం పై విష ప్రచారం చేస్తూ తామే ఇచ్చినట్టు ప్రచారం చేసుకుంటుందని మండిపడ్డారు. తెలంగాణ వరప్రదాయాన్ని కాళేశ్వరంపై విష ప్రచారం చేస్తుందని, గోదావరి నీళ్లను ఒడిసిపట్టి రైతులకు అందించిన చరిత్ర కేసీఆర్ దని అన్నారు. లక్షల మంది కార్యకర్తలతో బలంగా పార్టీ బీఆర్ఎస్ ఉందని, చాలా మంది నాయకులు దురాశతో పార్టీలు మారుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు అడిగినందుకు కాంగ్రెస్ మంత్రులు చెప్పుతో కొడతామని అహంకారంతో మాట్లాడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. చెన్నూర్ లో 1600 కోట్ల రూపాయల పనులను రద్దు చేశారని, మున్సిపాలిటీలో 100 కోట్ల పనులు నిలిపివేశారని అవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు వచ్చిన వలస పక్షులు వివేక్, వినోద్, వంశి, దేశంలోనే అత్యధిక ధనికుల్లో 9వ స్థానంలో వీళ్ల కుటుంబం ఉంటుందని, కుటుంబ పాలన గురించి కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని, వివేక్ ది కుటుంబ పాలన కాదా అని ప్రశ్నించారు. నేను ఈ మట్టిలో పుట్టిన బిడ్డనని, సింగరేణి కార్మిక కుటుంబ నేపథ్యం నుండి కార్మికుల సమస్యలపై పోరాడి వచ్చిన నాయకుడిని, కార్పొరేట్ కంపెనీలు, పరిశ్రమలు నాకు లేవని, కారు గుర్తుకే ఓటేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వేల్పుల రవి, డాక్టర్ రాజ రమేష్, బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.





# వివేక్ పై కొప్పుల ఈశ్వర్ చౌకబారు విమర్శలు మానుకోవాలి

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్

మందమర్రి టౌన్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్.
నిరంతరం పేద ప్రజలు, కార్మికుల కోసం పనిచేసిన దివంగత కాకా వెంకటస్వామి కుటుంబ చరిత్ర గొప్ప నేపథ్యమని, తెలంగాణ రాష్ట్ర సాధనలో అప్పటి ఎంపి వివేక్ పార్లమెంట్ లో పోరాడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించడానికి కీలక పాత్ర పోషించిన వివేక్ ను కుటుంబ పాలన అని విమర్శించే నైతిక హక్కు మాజి మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు లేదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివేక్ పై చౌకబారు విమర్శలు మానుకోవాలని, ఇంకొకసారి విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొతుకు సుదర్శన్, పుల్లూరి లక్ష్మణ్, మండ భాస్కర్, బత్తుల రమేష్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేరువట్ల శ్రీనివాస్, పట్టణ మహిళా అధ్యక్షురాలు గద్దం రజిని, మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్,



మహిళా కాంగ్రెస్ నాయకులు రాధ, ప్రవంతి, స్వరూప, యువజన కాంగ్రెస్ నాయకులు సునీల్ కుమార్, ఆంజనేయులు, నరసింహ, పిండి ఐలయ్య, ఏటూరి సుకూర్, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి ఐలయ్య, గుడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

## -ఎస్సై శివనీతి రాజశేఖర్

మందమర్రి మార్చి 21, సూర్య మేజర్ న్యూస్.
మందమర్రి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని దొరలబంగ్లా ఏరియాలో గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గురువారం పట్టణంలోని దొరలబంగ్లా ఏరియాలో గుడుంబా అమ్మకాలు జరుగుతున్నాయనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బంది ఆకస్మిక తనిఖీ నిర్వహించాగా మనుపాటి సంపత్ అనే వ్యక్తి వద్ద 6 లీటర్ల నాటుసారా లభించిందని అతడిని అదుపులోకి తీసుకొని విచారించగా, అక్రమ సంపాదన కోసం నిషేధిత గుడుంబాను నెన్నెల మండలం కు చెందిన గుర్తు తెలియని వ్యక్తి నుండి కొనుగోలు చేసి, ఇక్కడకు తీసుకువచ్చి అమ్ముతున్నానని నేరం అంగీకరించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# దొంగతనానికి ప్రయత్నించిన ముగ్గురు దొంగలు- కేసు నమోదు

మందమర్రి టౌన్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్.
మందమర్రి పట్టణంలోని లక్ష్మీభవాని కాలనీలో దొంగతనం చేసెందుకు ప్రయత్నించిన ముగ్గురు దొంగలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఎస్సై తెలిపిన వివరాల మేరకు గురువారం తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో మేకల లక్ష్మణ్ అనే వ్యక్తి ఇంటిలో గుర్తుతెలియని ముగ్గురు దొంగలు, ప్రవేశ ద్వారం ధ్వంసం చేసి ఇంటిలోకి ప్రవేశించారు, ఆ సమయంలో ఇంటిలోనే ఉన్న ఫిర్యాదారుడు శబ్దాలు విని, చరవాని ద్వారా చుట్టుపక్కల వారికి సమాచారం అందించడంతో వారు గట్టిగా శబ్దాలు చేయగా దొంగలు అక్కడినుండి పారిపోయారని ఇట్టి సంఘటనపై ఫిర్యాదారుడు ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ మందమర్రి పట్టణ, మండల ప్రజలకు కొన్ని సలహాలు సూచనలు చేశారు. మందమర్రి పట్టణం శరవేగంగా విస్తరిస్తూ కొత్త కొత్త కాలనీలు ఏర్పడుతున్నావని, అట్టి కాలనీలలోని గృహాలు దూరం దూరంగా ఒంటరిగా ఉన్నందున అక్కడ దొంగతనం జరగడానికి అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క ఇంటి యాజమాని స్వీయ రక్షణ కోసం తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అదేవిధంగా కాలనీలోకి వచ్చే పోయే దారులలో సీసీ కెమెరాలు ఉండే విధంగా కాలనీ నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒంటరిగా ఉన్న ఇండ్లలో విలువైన ఆభరణాలు, వస్తువులు ఉంచుకోకుండా జాగ్రత్త వహించాలని, రాత్రిపూట ఏదైనా అలజడి ఐనట్లయితే గనక, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై 100 కాల్ ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# బాధిత కుటుంబానికి ఫ్రెండ్స్ సేవాదళం సంస్థ ఆర్థిక భరోసా



మందమర్రి టౌన్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్.
మందమర్రి మండలం ఆదిల్ పేట్ గ్రామ పంచాయితీకి చెందిన లింగంపల్లి లింగయ్య(56) ఇటీవల మరణించగా మృతుని కుటుంబానికి అండగా ఫ్రెండ్స్ సేవాదళం సంస్థ నిలబడి చేయూతనందించింది. గురువారం లింగయ్య ది దశదినకర్మ సందర్భంగా నిరుపేద దీనావస్తకు చెందిన కుటుంబాన్ని అర్థం చేసుకున్న ఫ్రెండ్స్ సేవా దళం సభ్యుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 10,000 రూపాయల నగదుతో పాటుగా, నిత్యవసర సరుకులైన 50 కిలోల బియ్యం, ఐదు లీటర్ల మంచినూనే డబ్బాను, కుటుంబ సభ్యులకు ఫ్రెండ్స్ సేవాదలం సభ్యులు బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఫ్రెండ్స్ సేవా దళం సభ్యులను అభినందించారు.

# బదిలీ పై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

మందమర్రి టౌన్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్.
మందమర్రి ఏరియాలోని ఆర్కే ఓసిలో మేనేజర్‌గా విధులు




నిర్వహించి బదిలీపై ఇందారం ఓసి మేనేజర్‌గా బదిలీపై వెళ్తున్న సి.హెచ్ వెంకటేశ్వర్లు ను జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం జి.ఎం ఏ.మనోహర్ అధ్యక్షతన వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం ఏ మనోహర్ తో పాటు అధికారులు, సిబ్బంది సిహెచ్ వెంకటేశ్వర్లు కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వెంకటేశ్వర్లు చేసిన సేవలను అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ టు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, ఆర్కే ఓసి ప్రాజెక్ట్ అధికారి గోవిందరావు, కేకే ఓసి ప్రాజెక్టు అధికారి రమేష్, డీజీఎం ఐఈడి రాజన్న, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఎస్కె గ్రూప్ ఏజెంట్ విజయ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్మికులకు హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ క్షమాపణ చెప్పాలి

## - ఏఐటీయూసి నాయకుల డిమాండ్

మందమర్రి టౌన్, మార్చి 21, సూర్య మేజర్ న్యూస్.
కేకే ఓసీలో కార్మికునిపై హెచ్ ఎం జరిగిన సంఘటన అత్యంత నీచమైన చర్య అని, హెచ్ఎంఎస్ నాయకుడు రియాజ్ అహ్మద్ తన అనుచర ప్రైవేటు వ్యక్తులచే ఒక ఓవర్ మెన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఒక కార్మికున్ని బాడకావ్ అని దూషించడాన్ని ఏఐటీయూసీ యూనియన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కేకే ఓసీలో 18 మంది మహిళా కార్మిక సోదరీమణులు పనిచేస్తుండగా పై స్థాయి అధికారులు సూచించిన విధంగా రొటేషన్ పద్ధతిలో ఆ ఓవర్ మెన్ బెల్ట్ క్లీనింగ్ పనులలో మహిళా సోదరీమణులను పెట్టడం జరిగినదని, అందులోని ఒక మహిళా సోదర కార్మికురాలు నేను డిగ్రీ పీజీ చేశానని, నన్ను ఆఫీస్ వర్కులో పని పెట్టాలి తప్ప నేను ఇక్కడ పని చేయలేనని ఆ సోదరి చెప్పిందని, అట్టి విషయం ఓవర్ మెన్ అధికారుల దృష్టికి తీసుకుపోగా మేము చెప్పినట్టు చేయాలని అధికారులు అన్న పిదప నేను నా డ్యూటీ పరంగా పని స్థలాలలో డిస్ట్రిబ్యూషన్ చేశాను తప్ప వ్యక్తిగతంగా ఆ కార్మికురాలి పట్ల మాకు శత్రుత్వం లేదని, ఇట్టి విషయాన్ని హెచ్ఎంఎస్ నాయకులు ఆ కార్మిక సోదరిని ముందు పెట్టి రాజకీయం చేస్తున్న హెచ్ఎంఎస్ నాయకుల దివాలా కోర్ రాజకీయాన్ని ఏఐటీయూసీ యూనియన్ గా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం కేకే




ఓసీలో హెచ్ఎంఎస్ నాయకులను కార్మికులు ప్రతిఘటించడంతో ఒక కార్మికున్ని రియాజ్ అహ్మద్ బాడకావ్ అని దూషించడం పట్ల కార్మికులకు బేషరత్ గా క్షమాపణ చెప్పాలని, కేకే ఓ సి ఏఐటీయూసీ నాయకులపై నిరాధారమైనటువంటి ఆరోపణ మస్తర్లు పడి బయట చక్కర్లు కొడుతున్నారని ఆరోపించడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గోదావరిఖని ఏరియాలో రియాజ్ అహ్మద్ చరిత్ర ఏంటో అక్కడి కార్మిక వర్గానికి తెలుసని, వీరు సింగరేణి ఎన్నికల ముందు సర్కారు సంఘానికి అమ్ముడుపోయే హెచ్ఎంఎస్ నాయకులు నేడు ఏఐటీయూసీ యూనియన్ ను విమర్శించే నైతిక హక్కు లేదని, మీరు చేసిన ఆరోపణలు దమ్ముంటే నిరూపించాలని ఏఐటీయూసీ యూనియన్ నుండి సవాల్ చేస్తున్నామని, మహిళా కార్మిక సోదరి మనుల పట్ల ఏఐటీయూసీ యూనియన్ గా అపార గౌరవం ఉందని, సింగరేణిలో తండ్రులు మెడికల్ అన్ఫిట్ కొడుకులు లేని వాళ్ళు కూతుర్లకు ఉద్యోగ అవకాశాలు సింగరేణిలో చేస్తున్న మహిళా కార్మిక సోదరి మనులకు సూటబుల్ ఉద్యోగం ఇవ్వాలని ఏఐటీయూసీ యూనియన్ గా పోరాటాలు చేస్తున్నామని, వారి పట్ల మేము చిత్తశుద్ధితో ఉన్నటువంటి ఏఐటీయూసీ యూనియన్ ను నిందించడం సరైన విధానం కాదని, ఇప్పటికైనా హెచ్ఎంఎస్ యూనియన్ చౌకబారు ఆరోపణలు మానుకొని కార్మిక మన్ననలు పొందాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) మందమర్రి బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమ నాధుని సుదర్శన్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ లు సూచించారు. ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శిలు గాండ్ల సంపత్, మర్రి కుమార్, నాగేశ్వరరావు, నాయక్, ఓ శ్రీకాంత్, పూదారీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.